# పత్రికా ప్రకటన

తేది.27.07.2017.

# మోటారు సైకిళ్ళను దొంగిలించిన ఇద్దరు జువనైల్స్

## *సుమారు రూ.87 వేల విలువైన 4 మోటారు సైకిళ్ళు స్వాధీనం*

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.27.07.2017న సి.సి.యస్. పోలీసులు ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ వద్ద వాహనాలు తనిఖీలు చేస్తుండగా అటుగా మోటారు సైకిల్‌పై వచ్చిన ఇద్దరు జువైనల్స్ పోలీసులను గమనించి పారిపోయేందుకు ప్రయత్నించగా వారిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది.

విచారణలో ఇద్దరు జువైనల్స్ కలసి రాత్రి మరియు పగటి సమయాల్లో ఇంటి ముందు మరియు వాణిజ్య సముదాయాల వద్ద పార్కింగ్ చేసిన మోటారు బైక్‌లను మారు తాళాలతో దొంగిలించినట్లు వెల్లడి కావడంతో వీరిని అదుపులోకి తీసుకుని, వేరు వేరు ప్రాంతాల్లో దాచి ఉంచిన సుమారు రూ.87 వేల విలువైన 4 మోటారు సైకిళ్ళను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధి చిట్టినగర్‌కు చెందిన 17 సంవత్సరాల జువైనల్ మరియు గొల్లపాలెం గట్టు ప్రాంతానికి చెందిన 16 సం॥ జువైనల్ స్నేహితులు. చెడు వ్యసనాలకు అలవాటు పడిన ఇద్దరు జువైనల్స్ మోటారు సైకిళ్ళు దొంగిలించి, జల్సాలు చేయాలని అనుకున్నారు. ఈ క్రమంలో ఇద్దరు కలసి 2017 సం॥లో టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 2, సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో 1 మరియు పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో 1 మొత్తం 4 మోటారు సైకిళ్ళను మారు తాళాలు ఉపయోగించి దొంగిలించడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.27.07.2017న సి.సి.యస్ పోలీసులు ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ వద్ద వాహనాలు తనిఖీలు చేస్తుండగా అటుగా మోటారు సైకిల్‌పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు పోలీసులను గమనించి పారిపోయేందుకు ప్రయత్నించగా వారిని అదుపులోకి తీసుకుని, వేరు వేరు ప్రాంతాల్లో వీరు దాచి ఉంచిన 4 మోటారు బైక్‌లు స్వాధీనం చేసుకుని, ఇద్దరిని జువనైల్ హోమ్‌కు తరలించడం జరిగింది.

-- xx --